## కామెడీ కథ

# మళ్లీపెళ్లి

సుదర్శన్ గోడ గడియారంకేసి చూసాడు.

అయిదు గంటలు కావటానికి ఇంకో పావుగంట వుంది. సరిగ్గా అప్పుడే అటెండర్ వచ్చి 'సార్ అయ్యగారు అందర్నీ తన గదిలోకి రమ్మంటున్నారు'' అన్నాడు.

ఇంకో సమయంలో అయితే 'గదిలోకి రమ్మనటం' అనే విషయం మీద కామెంట్ చేసేవాడేమో గానీ, 'అయిదు' గంటలనేది సుదర్శన్‌కి డేంజర్ టైమ్. అప్పుడు బయలుదేరి వెళ్లకపోతే మళ్లీ రాత్రి ఎనిమిది గంటల దాకా ట్రైన్ లేదు.

''వీడేంటయ్యా-సరిగ్గా ట్రైన్ వచ్చే టైంకి మీటింగ్ అంటాడు. అయినా మొన్నవారమే కదా మీటింగ్ పెట్టాడు'' అన్నాడు సుదర్శన్ కోపంతో.

''హెడ్ ఆఫీస్ నుండి మెమోలు వచ్చాయేమో!'' అన్నాడు సుబ్బారావు.

''ఎవరికి వచ్చేది. వస్తే వాడికే రావాలి. అన్ని బ్రాంచిల్లోనూ వాటాలు పంచుకుంటున్నారు. వీడు మాత్రం ఒక్కడే తింటాడు'' అన్నాడు రాఘువ.

''అయ్యా-ఇది రోజూవుండే గొడవేగా-పదండి'' అన్నారెవరో. సుదర్శన్ చాలా కోపంగా సీట్లోంచి లేచాడు. అందరూ గదిలోకి వెళ్లేసరికి ఎవర్తోనో ఫోన్లో మాట్లాడుతున్నాడు.

''మళ్లీ చేస్తా'' అని ఫోన్ పెట్టేసాడు.

'ఆఫీస్ ఫోన్ బిల్లుల్లో సగం వీడి పర్సనల్ కాల్స్‌కే అవుతుంది' అనుకున్నాడు సుదర్శన్. అందరూ కూర్చున్నారు.

'అయ్యగారు' అనబడే ధర్మారావు (స్టాఫంతా 'అధర్మారావు' అనుకోవటం వేరే విషయం) స్టాఫ్ మెంబర్స్‌ని చిరునవ్వుతో చూసాడు.

బయట చేతులు కట్టుకుని నిలబడున్న అటెండర్‌ని చూస్తూ...

''నువ్వు కూడా లోపలకు రావోయ్'' అన్నాడు. వచ్చాక-

''ఈ నెల పదిహేను నుండి మీరెవ్వరూ లీవ్ పెట్టటానికి వీల్లేదోయ్, ఇరవై అయిదున మనమ్మాయి పెళ్లి'' అని ఆగాడు.

'మనమ్మాయి పెళ్లా!' అనబోయి రాఘవ చివరి నిముషంలో నిగ్రహించుకున్నాడు. అందరి రెస్పాన్స్ ఎలా వుంటుందా అని రెండు క్షణాలు పరిశీలించాడు. ఒక్క సుదర్శన్ తప్ప ఏ ఒక్కరూ తమలోని నవ్వునీ, వేదననీ, కనిపించనీయలేదు.

''ఏంటయ్యా సుదర్శన్-కొంచెం అనీజీగా వున్నావ్?'' అన్నాడు ధర్మారావు.

జవాబు చెప్పబోయే ముందు అప్రయత్నంగా వాచ్ చూసుకున్నాడు.

''ఏంటయ్యా ఎప్పుడూ వాచ్ చూసుకుంటావ్. మా అమ్మాయి పెళ్లయ్యే దాకానైనా హోమ్ టౌన్‌లో వుండవయ్యా'' అన్నాడు గంభీరంగా.

''ఆయన వుంటోంది హోమ్‌టౌన్‌లోనే నండి. ఉండాల్సింది హెడ్‌క్వార్టర్స్‌లో'' అన్నారెవరో.

''చూసావా-కన్‌ఫ్యూజ్ అయ్యాను. మనం ఎక్కడ ఉద్యోగం చేస్తుంటే అక్కడ వుండటం అనేది రూల్ మాత్రమే కాదయ్యా. మన ధర్మం''

''ఉంటాను సర్'' అన్నాడు సుదర్శన్ అతను వేరే టాపిక్‌లోకి వెళ్తాడనే భయంతో.

''గుడ్. మీ అందరికీ ఈ విషయం చెప్పటానికే పిలిపించాను. లిటరల్‌గా 'లీవ్' అనేదాన్ని నెలాఖరు వరకు బాన్ చేసాను. మీరెవరూ ఏ కథలు చెప్పినా నేను వినను. ఓ.కె.''

అందరూ తలలూపారు.

''అంతేకాదు, రేపట్నుంచి ప్రతిరోజూ ఈవినింగ్ మనం సమావేశం అయి- ఏం చేయాలనేది డిస్కస్ చేస్తున్నాం. రైట్'' అన్నాడు.

అందరూ మళ్లీ తలలూపారు.

''సుదర్శన్ ఈ పూటకి నువ్వు వెళ్లవచ్చు. రేపటి నుండి...''

''హెడ్ క్వార్టర్స్‌లో వుంటున్నాను సార్''

''గుడ్'' అని ఫోన్ అందుకున్నాడు.

అందరూ బయటకు వచ్చారు. సుదర్శన్ తాపీగా సిగరెట్ వెలిగించాడు.

''వీడికి ఎంతమంది అమ్మాయిలా'' అన్నాడు సుబ్బారావుని

''ఒక్కతేగాని-నువ్వేంటి ఇంకా తాపీగా కబుర్లు చెబుతున్నావ్?''

''ఈపాటికి బండి వెళ్లిపోయుంటుందిరా. అసలు ధర్మేడు ఏమనుకుంటున్నాడు. ఆడి కూతురు పెళ్లంటే-ప్రిన్స్ ఛార్లెస్ పెళ్లా? మనం దరం కవాతులు చేయాలా?''

''ఏమో బాబు..నువ్వయితే ఈ పదిహేనురోజులూ ఏ లాడ్జింగ్‌లోనో రూమ్ తీసుకునుండు''

''లాడ్జింగ్ ఎందుకురా. ధర్మడింట్లో అంట్లు తోముతూ, కూరలు తరుగుతూ రెండు ముద్దలు పెడితే తిని, బయట కాపలాకి పడుకుంటా'' అనగానే కిసుక్కున నవ్వారెవరో.

అంతలోనే టప్పున నోరు మూసుకున్నాడు.

'ధర్మడివి' పాము చెవులు.

★★★

రాత్రి-

పిల్లలిద్దరూ గదిలో మాట్లాడుకుంటున్నారు. హాల్లో ఇద్దరూ సీరియస్‌గా చర్చించుకుంటున్నారు.

''నీకుగాని వెర్రా-రెండేల కార్డులేయిస్తావా-అంటే భోయనాలకి ఎంతమందవుతారో తెలుసా?'' అంది 'ధర్మ'పత్ని.

''తెలుసు. నీకు తెలియాల్సిందేంటంటే- ఈ కార్డులు మనం వేయించటం లేదు, మన 'పార్టీ' వేయిస్తున్నాడు ఫ్రీగా''

''ఎంత ఫ్రీగా వేస్తే మాత్రం స్టాంపులంటించొద్దూ'' అంది 'ధర్మడి'పత్ని అప్పుడు ఫిలాసఫికల్‌గా నవ్వేసాడు. అటుపిమ్మట ఇలా వివరించాడు.


''మనకి బోల్డుమంది పార్టీలున్నారు. అందులో ఒకడు శుభలేఖలు వేయిస్తాడు. ఇంకొకడు వాటికి స్టాంపులంటిస్తాడు. మరొకడు షామియానాలు వేయిస్తాడు. వేరొకడు పాలూ-పెరుగూ తెప్పిస్తాడు. ట్రాన్స్‌పోర్ట్‌కి నాలుగు టాక్సీలు పంపకూడదూ అని మనమే ఒకర్ని పురమాయిస్తాం. ఇలా శుభలేఖల నుండి అప్పగింతల దాకా అందరూ తలొక పనిని నెత్తిమీద వేసుకుంటున్నారు..''

''నెత్తిమీద వేసుకోవటం ఏమిటి..భుజాల మీదయితేనూ..''

''నెత్తిమీదో వీపుమీదో. ఇది మనమ్మాయి పెళ్లనుకోవటం లేదు. ఎవరికి వారు తమ ఇంట్లో చేసుకునే పుణ్యకార్యంలా ఫీలౌతున్నారు'' అన్నాడు.

''అయినా కూడా అన్ని కార్డులెందుకయ్యా'' అంది ధర్మారావు భార్య.

''అదేంటోయ్. టోటల్‌గా మా బ్రాంచీలూ-హెడ్ ఆఫీస్ స్టాఫ్ కలిసి తొమ్మిది వందలు. అందరూ పెళ్లికి వస్తారు''



నిజంగా వస్తారా? నమ్మలేనట్లు అడిగింది పత్ని.

''వస్తారు. వచ్చి తీరతారు. పైగా నే ప్రమోషన్ లిస్ట్‌లో వున్నాను. రేపు నన్ను హెడ్ ఆఫీస్‌కి, అందులోనూ అడ్మినిస్ట్రేషన్ చూడమ ట్రాన్స్‌ఫర్ చేయబోతున్నారు. రేపట్నుంచి వార మనతో పనులుంటాయి. అంచేత వస్తారు. రా పోయినా ప్రెజెంటేషన్స్ పంపిస్తారు'' కాన్ఫిడెంట్‌గా చెప్పాడు.

''అంటే అంతమందికి భోజనాలు యారు చేయించాలా?''

''చెప్పాను కదా. బియ్యం నుండి ఉప్పులూ-పప్పుల దాకా వద్దన్నా అన్నీ స్తామంటున్నారు.''

''వద్దంటే ఎందుకు తెస్తారు లేవయ నువ్వే ఫోన్లో బాదుంటావు''

''నీకు ఎగతాళిగా వుంది''

''అది సరేగాని-పట్టుచీరల పార్టీలు ?''

''లేవు..చూద్దాం'' అన్నాడు ఆలోచి .

''అంటే'' అంది పత్ని

''ఇన్ని తెస్తున్నారు పట్టుచీరలు తేరా! ఎవరో ఒకరికి చెబుదాం. అసలు శుభలేఖలు అందుకోగానే బ్రాంచిల నుండి ఫోన్లు వస్తాయి''

''ఎందుకు?''

''ధర్మారావుగారూ మేం ప్రెజెంటేషన్స్ తేవాలనుకుంటున్నాం. అందరూ తెచ్చినవే తెస్తే బాగుండవు కదా. మీకేం కావాలో చెబితే అవే తెస్తాం అని''

''అట్లయితే క్యాష్‌గానే తీసుకుందాం''

''క్యాష్ అడిగితే బాగుంటుందంటావా?''

''ఆఫీసర్లకి బాగోకపోవటం ఏమిటి-ఇన్ని వస్తువులు తీసుకున్నప్పుడు-క్యాషయితే ఏమిటి?''

''చూద్దాంలే. పెళ్లిమాత్రం గ్రాండ్‌గా జరగాలి. నువ్వు ఎక్కడా రాజీపడొద్దు. ఏం కావాలన్నా అడుగు. నేను పార్టీలని అడుగుతా'' అంటుంటే 'ధర్మ' తనయుడు వచ్చాడు.

''నాన్నా-నాకు హీరోహోండా కావాలి. ఎవర్నన్నా అడిగి కొనిపెట్టవూ'' అన్నాడు.

''నువ్వుండరా. నాకు వడ్డాణం చేయించుకోవాలనుంది. అయినా ఇప్పుడే నీకేం తొందర. నీ పెళ్లి నాటికి మీ నాన్నగారు యింకా పెద్ద ఆఫీసర్ అవుతారు. అప్పుడు కారే అడుక్కుందాం.''

''అడుక్కోవటం కాదు'' ధర్మడు సరిచేసాడు.

''అదే లెండి. నోరుజారాను'' అందావిడ.

''సర్లే. ఇంకేం పనులున్నాయి''

''ఏం పనులేంటి. గోడలకి సున్నాలు వేయాలి. పాతబట్టలన్నీ ఉతికితే- ఓ పెట్టెలో దాస్తా-స్టీలు సామాన్ల కోసం- మీ ఆఫీస్ వాళ్లని రమ్మనకూడదూ''

''ఇలాంటి పనులు ఆఫీస్ క్లర్కులకి చెప్పకూడదు. నేను అటెండర్ని పంపిస్తా''

''ఒక్కడితో ఎలా అవుతుందయ్యా'' అంది విసుగ్గా.

''అరేయ్. మీ ఫ్రెండ్స్‌ని తీసుకురాకూడదూ. సరదాగా సున్నాలు కొట్టి వెళ్తారు'' అన్నాడు ధర్మారావు.

''నాకు డబ్బులిస్తేనే నేను పిలుచుకొస్తా'' అన్నాడు 'ధర్మ' తనయుడు.

''చూడవే వీడు''

''అన్నీ నీ బుద్ధులేలే. అయినా వాడు నీలా డబ్బులు దాయటం తప్పితే ఖర్చుపెట్టడు. అంతగా అయితే పిల్లలకి గ్లూకోజ్ నీళ్లిచ్చి పని చేయించుకుంటాను. ఇంటి పనులు నాకు వదిలేసి బయటి పనులు చూసుకో'' అంది పత్ని.

ధర్మారావు తలూపాడు.

జానకీ చంద్రశేఖర్

★★★

అదే రాత్రి-

సుబ్బారావింట్లో పెద్ద గొడవ జరుగుత ది.

''మా అన్నయ్యగారమ్మాయి పెళ్లికి ారా. ముందు నుంచీ మా వాళ్లంటే మీకు ప ులే'' అంటూ ముక్కు చీదటం మొదలు ్రింది సుబ్బారావు భార్య.

''నీకు తెలియదే. మా ధర్మడు ర్ఫ్యూ పెట్టాడు. ఆ కర్ఫ్యూలో కనిపిస్తే కాల్చేస్తార వీడు కనిపించకపోతే కాల్చేస్తాడు. నువ్వూ మన పెద్దాడూ పెళ్లికి వెళ్లండి. నువ్వు ఎంత డబ కావాలంటే అంత తీసుకో. ప్రెజెంటేషన్‌గా నువ్వ ఫ్రిజ్ కొనిచ్చినా నేను ఫ్రీజ్ కాను'' అని ఆమెను బ్లబరిచే ప్రయత్నం చేస్తున్నాడు.

అప్పటికి కొంత కన్విన్స్ అయింది.

''అది కాదండీ. ఇంకొన్ని పెళ్లిళ్లున యి. వాటికెవరు వెళ్తారు''

''అవన్నీ నాకు తెలియదే. ఇరవై ఎనిమి దాకా సెలవు పెడితే మనకి ఈ ఊరినీళ్లు తాగే ్టం లేనట్లే..''

''ఏం చేస్తాం. ఇరవై నాలుగున పెళ్లి చూ కుని ఇరవై అయిదుకల్లా వచ్చేస్తా'' అంది.

సుబ్బారావు భార్య రెండు చేతులూ ప కుని 'థాంక్స్' అన్నాడు.

''ఇంతకీ ఈ

**అర్జున్ ఉవాచ**

హృతిక్ రోషన్ మీకు పోటీగా ఫీలవుతున్నారా అని అర్జున్ రాంపాలని ప్రశ్నిస్తే... నేను అతనికి పోటీ ఏమిటి నా మొహం! హృతిక్ గొప్ప నటుడు. అయితే గియితే షారుఖ్ పోటీ కావాలి , నేనేంటి. అయినా హృతిక్ ఓ డిఫరెంట్ యాక్టర్. ఎవరూ పో కాదు...అంటూ సెలవిచ్చాడు అర్జున్. ఇక వదిలేద్దాం.

మేనేజ ఎవడయ్యా. మనిషా..ఇంకేమన ా'' అంటుంటే-

'మాకు నీ అంత ధైర్యం వుంటే బాగు ేది' అనుకున్నాడు సుబ్బారావు.

★★★

ఇరవై అయిదు-

పెళ్లిమంటపం బాగా అలంకరించబడి ఫ ది.

ధర్మారావు మ్యారేజ్‌హాల్ బయట బడ్డాడు. సుదర్శన్ వంటల దగ్గర పర్యవేక్షణ ేస్తున్నాడు. సుబ్బారావు కుర్చీల్లో అతిథుల్ని కూ ్చబెడుతున్నాడు.

ఇంతలో ఓ పెద్దాయన్ని సుబ్బా పుని చూస్తూ...

''అరేయ్-నువ్వు మా వాడికిందే పని చే ా'' అనడిగేడు. నోటంట మాటరాక సుబ్బా ావు తలూపాడు.

''మరేంటట్టా నంగినంగిగా తిరుగుతావ్. టీ, కాఫీలు అందుకో. ఇది మనింట్లో పెళ్లి. మన పనులు మనం చేసుకోవటంలో తప్పులేదు ఏమంటావ్!''

''కదండి మరి'' అన్నాడు సుబ్బారావు ఏడుపులాంటి నవ్వుతో.

ధర్మారావు వంట చేస్తున్న చోటికి వచ్చాడు. సుదర్శన్‌ని చూసి-

''పెరుగు కొంచెం ఎక్కువగా వుండేమో నయ్యా''

''వేసవికాలం. కదండి. తాగేస్తారు'' అన్నాడు సుదర్శన్.

''సర్లే. జాగ్రత్త. ఇదంతా నువ్వు చూసుకోవాల్సిందే'' అని వెళ్లాడు.

'రేయ్- ఏ కేటరింగ్ వాళ్లకో యిస్తే సరిపోయేది. నువ్వా పని చేయవు' అనుకుంటూ సిగరెట్ వెలిగించాడు.

బయట రాఘవరావు వున్నాడు.

ఓ ప్రక్క- ధర్మడి 'పత్ని' తనయుడికి సీరియస్‌గా ఏదో చెబుతోంది.

''నాన్నా. ప్రెజెంటేషన్ల దగ్గర నువ్వే కూర్చో. జాగ్రత్త క్యాష్‌ని కవర్లలో పెట్టి యిస్తారు''

''నాన్నకి ఆఫీసులో యిచ్చినట్టా..''

''అబ్బా చెప్పింది విను. క్యాష్‌ని లెదర్ బ్యాగ్‌లో వేసుకో. వస్తువుల్నోస్తే ఓ పక్కన పెట్టించి-వాటి మీదో కన్నేయ్'' ''అమ్మా..పెద్ద పెద్ద ఆర్టికల్స్ వస్తే రిక్షా డబ్బులడగనా?''



''దేనికిరా?''

''ఇంటికి పంపించటానికి''

''మా బాబే'' అని బుగ్గలు ప్రేమగా తడిమింది. అంతలోనే

''వద్దులే. అన్నీ ఓసారే తీసుకెళ్దాం. మీ నాన్న ఫ్రెండ్ టాటాసుమో పెట్టారు. రెండు మూడు ట్రిప్పులు వేద్దాం'' అంది.

'మీ నాన్నకి ఫ్రెండ్స్ వుండరు. పార్టీలే వుంటారు' అనుకున్నాడు రాఘవ.

ముహూర్త సమయం దగ్గర పడుతోంది.

ధర్మారావు హడావుడిగా వచ్చాడు.

''ఏంటయ్యా మనవాళ్లు ఎవరూ రావటం లేదు.''

''బస్సులు లేటయివుంటాయి''

''కాదయ్యా అన్ని ట్రైయిన్లూ వచ్చేసాయి. బస్సులు కూడా వచ్చుంటాయి'' అంటుంటే ఒక తను వచ్చి, ''ధర్మారావంటే ఎవరు?'' అనడిగాడు.

''వీరే'' అన్నాడు రాఘవ.

''టెలిగ్రామండి'' అని ఓ అయిదారు అందించాడు.

సంతకం పెట్టి తీసుకుంటుంటే ధర్మారావు ముఖం మాడిపోయింది.

'మీరందరూ టెలిగ్రామ్‌లిచ్చి చేతులు దులుపుకుంటున్నారా.. చూస్తాన్నా మిమ్మల్ని వదలను' అనుకున్నాడు మనసులో.

అప్పటి నుండి బయటకీ- లోపలికీ కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు. టెలిగ్రాముల మీద టెలిగ్రాములు వచ్చిపడుతున్నాయి.

ఓ పక్క నుంచి మంత్రాలు చదువుతూ-

''అయ్యా పెళ్లికూతురి తండ్రిని వెంటనే రమ్మనండి'' అన్నాడు పురోహితుడు.

ధర్మారావుకిక తప్పలేదు. యాంత్రికంగా పురోహితుడు చెప్పిన పనులు చేస్తున్నాడు. వండించే వంటకాలు ఏం చేసుకోవాలో తెలియటం లేదు. ముందు భోజనాలయితేగానీ ఓ పిక్చర్ రాదు అనుకున్నాడు.

'అందరూ తినిపోయేవాళ్లేనా- ఒక్కడు కూడా ప్రెజెంటేషన్ యివ్వటం లేదు' అనుకుంటూ చూస్తున్నాడు ధర్మారావు కొడుకు.

వాడికి 'క్యాష్' ఎవరన్నా యిస్తే అందులో కొంత నొక్కేయాలనుంది.

ఓ పక్క నుంచి భోజనాలు మొదలయ్యాయి. ధర్మారావు వచ్చి చూసేటప్పటికి ఓ వంతు వంటకాలు ఖర్చయ్యాయి. మూడువంతులు మిగిలిపోయాయి. ఇంకో బంతి లేస్తోంది. వాచ్ చూసుకున్నాడు.

''రాజా'' అని పిలిచి అతని చెవిలో ఏదో

చెప్పాడు.

రాజు ఉరుకులు, పరుగుల మీద వెళ్లాడు. సుదర్శన్‌ని పిలిచి ఇంకో రెండు గంగాళా ు అన్నం వండించమన్నాడు.

''ఇంకా ఎందుకు సార్. ఇప్పుడు ు చాలు కదా''

''నువ్వు వండించు నేను చెబుతా'' న్నాడు.

★★★

రాజు ఆ హోటల్ మేనేజర్ని కలిసా

''సార్..మా దగ్గర ెటబుల్ పలావ్-కూరలూ-పెరుగూ వున్నాం. ఎంతి స్తారో చెప్పండి'' అన్నాడు.

''ఎవడ్రా నువ్వు-ఇది హోటలను న్నావా? ముష్టోళ్ల కాలనీ అనుకున్నావా?'' అని క ం తెచ్చుకున్నాడు.

''అయ్యా-కోపం తెచ్చుకోవద్దు. ీ ు ధర్మారావుగారు తెలుసుగా. వారి అటెండర్‌ని ీరు ఓ వంద భోజనం తీసుకోండి. మిగతా ోటల్ను వారిని కనుక్కుంటాను''

''ఇదాయన అమ్మమన్నాడా? నువ్వ మ్ముతున్నావా?''

''ఛీ...ఛీ..నేను అట్టాంటి వెధవ ప ేయను. అయ్యగారే మాట్లాడి రమ్మన్నారు''

''ఆ ముక్కే మీ అయ్యగారికి ప్పు. ఆ కళ్యాణ మంటపం దగ్గర్లో లేబరుంటా . పిలిస్తే తృప్తిగా భోంచేసి వెళ్తారు. కావాలంటే అయిదో పదో చేతిలో పెట్టి వెళ్తారు''

''అది కుదరదులెండి'' అని పరిగెత ు.

దాదాపు ఆ వూర్లో హోటళ్లన్నీ ిగి 'ఛీ' అనిపించుకున్నాడు.

కళ్యాణమంటపం దగ్గరకి ్లేటప్పటికి-దృశ్యం ఇంకోలా వుంది.

సాంబారులో నీళ్లు పోసి పలచగా చేసారు. ఆఫీస్ తాళాలు తెరిచి పాతపేపర్లు చ్చారు. నాలుగు రకాల పొట్లాలు కట్టటం దలుపెట్టారు. కర్డ్ రైస్, వెజిటబుల్ పలావ్ సాంబారన్నం, కూరలు ధర్మారావు ఇంటికి ాటాసు మోలో చేరిపోయాయి. వాటిని తమ జ్‌లో... చుట్టుపక్కల వారి ఫ్రిజ్‌ల్లో దాచిపెట్టారు.

''రాజూ... నువ్వు మజ్జిగ అమ్ముకురా. క్లర్కులందరూ పొట్లాలు అమ్మాలి. ఒక్కో పొట్లం రూపాయిన్నర. ఎవరు ఎన్నెన్ని పొట్లాలు తీసుకెళ్తే అన్ని పైసలు రేపు ఆఫీసులో కట్టాలి. ఫ్రీగా యిచ్చామంటే కుదరదు'' అని ధర్ముడు స్ట్రిక్టుగా చెప్పాడు.

క్లర్కులందరూ ఒకరి ముఖాలు ఇంకొకరు చూసుకున్నారు.

★★★

రైల్వే స్టేషన్.

క్యారీబాగుల్లో ఇద్దరు అక్కడికి వచ్చారు. సుబ్బారావు చొక్కా విప్పి తలపాగాలా చుట్టాడు.

''పలావ్... పలావ్... రూపాయిన్నరకే పలావ్'' అనరిచాడు.

''సాంబారన్నం సాంబారన్నం'' అని ఇంకెవరో అరుస్తున్నారు.

అటు చూస్తే రాఘవ. తను పొట్లం రూపాయికే యిస్తానంటున్నాడు.

ఇలా కుదరదని సుబ్బారావు బస్టాండ్‌కి వెళ్లాడు.

మొత్తం మీద నాలుగు పొట్లాలు అమ్మగలిగాడు. అందులో ఒకరు వెజిటేరియనా అంటే అవునన్నాడు. ఇంకొకరు 'కోడిపలావా' అంటే అంత టేస్టుంటుందన్నాడు. కొందరు పైసలు కిందకు విసిరారు.

అరిచి అరిచి అలిసిపోయాడు. ధర్ముడు భోం చేయనివ్వకుండా తరిమేసాడు.

అందుకే ఓ పొట్లం విప్పుకొని తిన్నాడు. దాహం వేసింది.

''మజ్జిగ-మజ్జిగ'' అనరుస్తుంటే అతన్ని పిలిచాడు.

మోకాలిపైకి ప్యాంట్ మడిచిన రాజు వచ్చాడు. వొంటి మీద చొక్కా లేదు. ''మీరా సార్'' అన్నాడు.

''ఏం చేస్తాం ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చింది'' అన్నాడు.

మజ్జిగ తాగి పలావ్ పొట్లం యివ్వబోయాడు.

''వద్దులెండి క్యాషివ్వండి'' అన్నాడు రాజు.

సుబ్బారావు మళ్లీ లేచాడు.

అప్పుడే హైదరాబాద్ నుండి ఓ బస్సు వచ్చింది. అందులో నుండి ఒకతను దిగి సుబ్బారావుని ఎగాదిగా చూసాడు.

''మీ పేరు సుబ్బారావా?'' అనడిగేడు.

''అవునండి''

''మీది పెద్ద ఫ్యామిలీనా..రాత్రిపూట బిజినెస్ చేస్తున్నారు?''

అంటుంటే గుర్తుపట్టాడు.. అతనో జూనియర్ అసిస్టెంట్. హెడ్ ఆఫీస్‌లో పని చేస్తుంటాడు.

అతని చేతిలో ఓ పొట్లం పెట్టి జరిగిందిచెప్పుకొచ్చాడు.

అతను తింటూ విన్నాడు.

''మా హైదరాబాద్‌లో అయితే ఎంగిలి అన్నాలు కొనేవారున్నారు. వారు ప్లేటు ఇంతని అమ్ముతారు. మన ఆఫీస పక్కగల్లీలోనే వుంటారు''

''అదన్నమాట విషయం. ధర్ముడు ఎప్పుడో అక్కడ తినుంటాడు'' అన్నాడు.

పెళ్లి మంటపం దగ్గర అమ్మాయిని అప్పగింతలు యిస్తున్నందుకు ధర్మారావుకి దుఃఖం రాలేదు. ఇంతమంది ఒక్క వెన్నులో యిన్ని పొట్లు పొడిచినందుకు ఏడ్చాడు.

ధర్మ'పత్ని' ఏడ్చింది. 'తనయుడు' భోరుమన్నాడు.

'తనయ' బావురుమంది.

ఇది చూసిన వారు ఆడపిల్లని కన్నవారికి యిది తప్పుతుందా అని కన్నీళ్లు పెట్టుకున్నారు.

★★★

ఉదయం పది గంటలు.

సుబ్బారావు ఇంటికి వచ్చేసరికి కొడుకు వాంతులు చేసుకుంటున్నాడు.

''ఏమైందే'' అన్నాడు.

''ఎవడో ముదనష్టపోడు- రెండు పలావులు రెండు రూపాయలకే అని బస్టాండులో అమ్మాడంట. అది తిన్నాడు. వాంతి చేసుకున్నాడు.''

''వీడెందుకెళ్లాడు అక్కడికి?''

''ఎవర్నో పంపించటానికి వెళ్తే-ఆ తలమాసినోడు తలకి గుడ్డ చుట్టుకుని మరీ అమ్మాడంట''

గతుక్కుమన్నాడు.

''నువ్వేంటి-ఇప్పటిదాకా''

''పెళ్లికదా-ఏవేవో పనులుంటాయి.''

''పెళ్లా..జనాన్ని బాది చేస్తున్నాడంట కదా. మా అన్నయ్యగారమ్మాయి పెళ్లిలో మీ ఆఫీసాయన కలిసాడు. ఇంత 'ముష్టి' పెళ్లి చేసేకంటే ఏ రిజిస్టర్ మారేజో చేయొచ్చుగా''.

సుబ్బారావు తేలుకుట్టిన దొంగలా మాట్లాడలేదు.

డబ్బులు లెక్క చూసుకుంటే అయిదు రూపాయలు తగ్గాయి.

ఎందుకు తగ్గాయా అని ఆలోచించబోయి మానేసాడు.

మరుసటి రోజు ఆ డబ్బులన్నీ 'ధర్మారావు'కి జమ చేయటంతో 'ముష్టి పెళ్లి' తాలూకు చివరి అంకం ముగిసింది. ✪

